

# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

శనివారం 24-1-2026 పేజీలు : 11


వరంగల్ : రబీ సీజన్ ప్రారంభమై వరి నాట్లు పూర్తి కావస్తున్నా రైతు భరోసా పేరిట ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం అన్నదాతలకు అందలేదు. పెట్టుబడుల కోసం రైతులు అప్పులు చేయాల్సిన పరిస్థితి నివారించి వారికి అండగా నిలిచేందుకు ఈ పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరిట ప్రారంభించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని రైతుభరోసాగా మార్చింది కానీ సాయానికి భరోసా మాత్రం ఇవ్వడంలేదని రైతులు విమర్శిస్తున్నారు. ఈ రబీ సీజన్‌లో జిల్లాలో 2.72 లక్షల ఎకరాల్లో వరి, 30 వేల ఎకరాల్లో మొక్కజొన్న, మరో 14 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగుచేస్తారని వ్యవసాయశాఖ అంచనా వేసింది. అందుకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు కార్యాచరణ రూపొందించింది. ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని సీజన్?కు ముందే అమలు చేసి పెట్టుబడుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించాల్సి ఉండగా నాట్లు పూర్తికావస్తున్నా పెట్టుబడి సాయం విడుదల కాలేదు. జిల్లాలో ఇప్పటికే రైతులు 1,99,032 ఎకరాల్లో వరి, 26 వేల ఎకరాల్లో మొక్కజొన్న, మరో 500 ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేశారు. వ్యవసాయశాఖ అంచనా వేసిన మేరకు ఈనెలాఖరుకు వరి నాట్లు, ఇతర పంటల సాగు పూర్తికానున్నది.




# రబీకి రైతు భరోసా ఏదీ?



2 లో..

## గ్రామంలో కుక్కల హత్యలు

- ప్రజల్లో ఆందోళన
- గ్రామంలో పిల్ల కుక్కల ఏడుపులు



### ప్రతి మహిళ వ్యాపార పరిశ్రమ వేత్తగా

## అభివృద్ధి చెందడమే సీఎం లక్ష్యం

మహిళల అభ్యున్నతికి 40 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు
రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

పాలకుర్తి జనవరి 23 ప్రజాజ్యోతి

మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి తో వ్యాపార పారిశ్రామికవేత్త లుగా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 47 లక్షలతో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ భోజనశాలను ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు.

మిగతా 7లో...

# మడికొండ గురుకులంలో 'మిషన్ ఎక్సలెన్స్' కార్యక్రమం ప్రారంభం

## జాతీయ స్థాయి పోటీ పరీక్షల శిక్షణకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శ్రీకారం







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 23, (ప్రజా జ్యోతి):** జిల్లాలోని విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా రూపొందించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం 'మిషన్ ఎక్సలెన్స్' ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శుక్రవారం మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలికలు)లో ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసి, మొత్తం 80 మంది విద్యార్థులకు (40 బాలికలు, 40 బాలురు) గణితం--భౌతికశాస్త్రం--రసాయనశాస్త్రం, జీవశాస్త్ర విభాగాల్లో జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ దీప ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతిభలో ఏమాత్రం తక్కువ కాదని, సరైన మార్గదర్శకత్వం మరియు నాణ్యమైన శిక్షణ లభిస్తే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించగలరని తెలిపారు. ఆ లక్ష్యంతోనే ఈ మిషన్ ఎక్సలెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. 70 రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణ శిబిరంలో అనుభవజ్ఞులైన కేయంసీ, జాతీయ సాంకేతిక సంస్థ అధ్యాపకులు, అలాగే జిల్లాలోని సీనియర్ కళాశాల ఉపాధ్యాయుల ద్వారా అకడమిక్ శిక్షణ, నమూనా పరీక్షలు, సందేహ నివృత్తి తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అజ్మీరా గోపాల్ ఆధ్వర్యంలో, జిల్లా సమన్వయ అధికారి మరియు మడికొండ కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలురు) వర్ధన్నపేట ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో కుక్కల హత్యలు ప్రజల్లో ఆందోళన

## - గ్రామంలో పిల్ల కుక్కల ఏడుపులు



**దామెర, జనవరి 23 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో కుక్కల బెడద, కోతుల బెడదలు గ్రామాల్లో తగ్గిస్తామని ఇచ్చిన హామీల్లో భాగంగా కుక్కలను మందులు పెట్టి చంపుతున్న సంఘటనలు గ్రామాల్లో జరుగుతున్నాయి. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయి. అయినప్పటికీ హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామంలో కుక్కలను హత్య చేసి గ్రామ పంచాయితీ ట్రాక్టర్ లో తరలిస్తుండడంతో గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. గ్రామంలో వీధి కుక్కలను అక్రమంగా చంపుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొన్ని రోజులుగా విష ప్రయోగం చేసి కుక్కలను చంపుతున్నారనే ఆరోపణలతో కోర్టు జోక్యం చేసుకొని పూడ్చిన కుక్కలను సైతం తీసి పోస్టు మార్టం నిర్వహిస్తున్న సంఘటనలు రాష్ట్రంలో జరుగుతున్నాయి. ఇలాంటి సంఘటనలతో గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. గ్రామంలో చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఉండటంతో ఈ తరహా చర్యల వల్ల ప్రజారోగ్యానికి కూడా ముప్పు ఏర్పడుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. మృత కుక్కలను తరలించడంతో వాటి పిల్ల కుక్కల ఏడుపులు ఆవేదన కలిగిస్తున్నదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జంతువులపై ఈ విధమైన అమానుష చర్యలు చట్ట విరుద్ధమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం – **పంచాయితీ కార్యదర్శి** ఈ విషయమై పులుకుర్తి పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ వివరణ కోరగా.. తమ దృష్టికి రాలేదన్నారు. అలాంటివి జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. కుక్కలను తరలించేందుకు గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ఉపయోగించినట్టు అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, వీధి కుక్కల సమస్యకు శాస్త్రీయ పరిష్కారాలు చూపాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సొసైటీ గోదాం కొరకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**ఆత్మకూరు, జనవరి 23 (ప్రజాజ్యోతి):** సొసైటీ గోదాం కొరకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో పిఎసిఎస్ పెద్దాపురం సొసైటీ గోదాంల కొరకు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సొసైటీ గోదాంల నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన పూర్తి చేసి గోదాంల నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్మిస్తున్న సోలార్ ప్లాంట్ కు సంబంధించిన భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, కమలాపురం రమేష్, పరకాల కాంగ్రెస్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ గౌడ్, కక్కెర్ల రాజు, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, పరికిరాల వాసు, చౌళ్లపల్లి మాజీ సర్పంచ్ కంచ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులకు తోడుగా ట్రెసా

## - ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి



**దామెర, జనవరి 23 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న రెవెన్యూ అధికారులకు తోడుగా తెస పనిచేస్తుందని ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి కార్యదర్శి గౌతమ్ లో అన్నారు. శు [illegible] హనుమకొండ జిల్లా దామెర మండలం దుర్గంపేటలోని ఎనసర్ హోటల్లో ఉమ్మడి జిల్లా రెవెన్యూ అధికారులు కార్యవర్గంతో ఆయన సమావేశం అయ్యారు. సమావేశానికి హాజరైన వారిని ఉమ్మడి జిల్లా అధికారులు పుష్పగుచ్ఛ మందించి స్వాగతం పలికారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... భూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమస్యలు పరిష్కరిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అలాగే ప్రజల్లో రెవెన్యూ అధికారులు పై మంచి అభిప్రాయాన్ని కొనసాగించాలో చేయాలన్నారు ఈ సందర్భంగా హోమ్మర్ జిల్లా అధికారులు పలు సమస్యలను రాష్ట్ర రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లగా సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలోఆర్డీవో లు సుమ, డాక్టర్ కె నారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రియాజుద్దీన్, తహశీల్దార్లు జగన్మోహన్ రెడ్డి, జ్యోతి వరలక్ష్మీ దేవి, దేశ్యా, రాజ్ కుమార్, బావు సింగ్, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు



**ఆత్మకూరు, జనవరి 23 (ప్రజాజ్యోతి):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, యువనేత నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆత్మకూరు టిడిపి మండల అధ్యక్షులు మరిగిద్దె రాజేశ్వర రావు ఆధ్వర్యంలో భద్రకాళి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి 101 కొబ్బరికాయలు సమర్పించి, నారా లోకేష్ పేరు మీద వేద పండితులచే ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం మహాకుంభమేళా వాతావరణాన్ని తలపించేలా మినీ మేడారం అగ్రం పాడు జాతరలో మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్?ఎస్?ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపెల్లి రవీందర్, పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్, తెలుగు యువత నాయకులు అందె అభిలాష్ విశ్వకర్మ హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మినీ మేడారం అగ్రంప్పాడు లో సమ్మక్క సారళమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎత్తు బెల్లం సమర్పించారు. అలాగే దామెర మండల అధ్యక్షులు నల్ల రవి, గీసుకొండ మండల కార్యదర్శి సంభాషివరావు, వరంగల్ పార్లమెంట్ నాయకులు హరిదాస్యం సురేష్, సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, టీఎన్?ఎస్?ఎఫ్ నాయకులు రేవంత్, మహేష్, శివ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ గారు ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని రాష్ట్రానికి, యువతకు మరిన్ని సేవలు అందించాలని భద్రకాళి అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు టిడిపి నాయకులు తెలిపారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 'చెన్నకేశవ స్వామి'కి ఆభరణాలు

**ఆత్మకూరు, జనవరి 23 (ప్రజాజ్యోతి):** తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా చెన్నకేశవ స్వామి వారికి ఆభరణాలు చేయించి అంకితం చేశారు. ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ వాస్తవ్యులు క్రీ.శే. శ్రీ పెరుమాండ్ల కనుకయ్య, వీరమ్మ దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు పెరుమాండ్ల మదన్ మోహన్--ప్రభావతి దంపతులు, వారి కుమారుడు పెరుమాండ్ల కిషోర్ కలిసి శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారికి వెండి ఆభరణాలు చేయించారు. స్వామి వారికి కిరీటం, వక్షస్థలం, పాదాలకు సంబంధించిన ఆభరణాలను అత్యంత భక్తి శ్రద్ధలతో తయారు చేసి ఆలయ కమిటీకి, గ్రామ సర్పంచ్?కు, గ్రామ ప్రజలకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తడక నీరజ--శ్రీను, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తాటిపర్తి మోహన్ రావు, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ అర్షం రాజేందర్, కమిటీ సభ్యులు అంకతి రాజ్ కుమార్, అర్షం అహల్య, లొల్లటి రాజు, లైట్ వెయిట్ బ్రిక్స్ కంపెనీ యజమాని సంపెల్లి నర్సింగ రావు, కొండపర్తి శ్యామ్ ప్రసాద్, తడక రవీందర్, ఉడుత మురళి, ఓదెల భీముడు, మానగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అర్చకులు వద్దెవరం నవ్య గోపి గార్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఆభరణాలు అంకితం చేసిన పెరుమాండ్ల మదన్ మోహన్ కుటుంబ సభ్యులకు నీరుకుళ్ళ గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి ఓటర్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 23, (ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ స్నేహ శబరిష్, ఓటర్లతో దేశ పౌరులుగా మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతాం. కులం, మతం, జాతి, వర్గం, భాషాపరమైన ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తాం' అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ప్రతి ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల నిర్వహిస్తోందన్నారు. దినోత్సవాన్ని ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని, ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 23, (ప్రజా జ్యోతి):** మై భారత్ -- వరంగల్, యువజన వ్యవహారాలు ఒ క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమంలో భాగంగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన 40 మంది యువతీ యువకులు ఉమ్మడి వరంగల్ జిల్లాని సందర్శించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక ప్రదేశాలను సందర్శించి వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవడంతో పాటు, వద్దేపల్లి పల్ల రవీందర్ రెడ్డి భవన్?లో నిర్వహించిన యువత మధ్య పరస్పర అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్ వివిధ రాష్ట్రాల సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలతో సమృద్ధిగా ఉందని, ఇలాంటి యువజన మార్పిడి కార్యక్రమాలు దేశ సమైక్యత, జాతీయ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. యువత దేశ భవిష్యత్తు అని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మై భారత్ -- వరంగల్ ఉప సంచాలకులు చింతల అన్వేష్, వాలంటీర్లు సురేష్, నవీన్, కర్ణాటక రాష్ట్ర యువజన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసం

**పరకాల, జనవరి 23, (ప్రజా జ్యోతి):** వసంత పంచమిని పురస్కరించుకుని పరకాల పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాఘమాసం శుద్ధ పంచమి, సరస్వతీ మాతా జన్మదినం సందర్భంగా చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో జరిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సమితి అధ్యక్షులు డాక్టర్ నాగబండి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు సాధు సర్వశం, కోశాధికారి, కార్యదర్శి చందుపట్ల చంద్రమోహన్, పాఠశాల కోశాధికారి యర్రం రామన్న, ప్రధానాచార్యులు పి. చంద్రశేఖర్ హాజరయ్యారు. అలాగే మాతాజీలు, ఆచార్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. సరస్వతీ మాత ఆశీస్సులతో విద్యాభ్యాసానికి తొలి అడుగు వేయడం ఎంతో శుభప్రదమని వారు తెలిపారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా సాగింది.



# ప్రాణాలు కాపాడేందుకు ఎస్సై సిపిఆర్ అయినా దక్కని ప్రాణం

**దామెర, జనవరి 23 (ప్రజాజ్యోతి):** ప్రాణాలు కాపాడేందుకు ఎస్సై సిపిఆర్ చేసిన ప్రాణం దక్కలేదు. ఈ హృదయ విధారకర సంఘటన హనుమకొండ జిల్లా దామెర పోలీస్ స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనను చూసిన స్థానికులు చలించిపోయారు. దామెర పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం దామెర కు చెందిన భాషబోయిన రాజాలు (58) పోలీస్ స్టేషన్ సమీపంలోని వాటర్ ట్యాంకు వద్ద కూర్చుని ఉన్నాడు. పక్కనే ఉన్న వారి తో మాట్లాడుకుంటూ అకస్మాత్తుగా కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు అక్కడే విధుల్లో ఉన్న ఎస్సై కొంక అశోక్ కు సమాచారం అందించగా ఎస్సై చేరుకొని వెంటనే సిపీఆర్ చేశాడు. ప్రాణాన్ని నిలిపేందుకు తన శాయశక్తుల ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. వెంటనే 108 సిబ్బంది చేరుకొని అతన్ని పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లుగా ధ్రువీకరించారు. దీంతో ఎస్సై అశోక్ మృతదేహాన్ని తన స్వహస్తాలతో ట్రాక్టర్ లో వేసి అతని ఇంటికి చేర్చారు. ఈ సందర్భంగా ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించిన ఎస్సై అశోక్ ను స్థానికులు అభినందించారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి

## 50 కేజీల బియ్యం నూనె కాన్ అందజేత

**రాయపర్తి జనవరి 23 ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో శు క్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల మల్లయ్య ఇటీవల అనా రోగ్యంతో మరణి ంచగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసి నఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రాము చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,మండల పార్టీ ముఖ్య నాయకులు గజావెల్లి ప్రసాద్ , చందు మల్లేష్, ఎండీ అక్బర్, ఎండీ యూసఫ్, మచ్చ సత్యం, ఎనగందుల యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, బండారి అశోక్, ఐత రవి, ఐత జంపి, ఉబ్బని మధు, ఉబ్బని కిషోర్, గారే విష్ణు, గారే యకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో కుప్పకూలిన నేమ్ బోర్డు..తప్పిన పెను ప్రమాదం

## - అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం..భక్తుడికి గాయాలు..

## - ఆసుపత్రికి తరలింపు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బహిర్గతమైంది. మేడారం జాతర ఏర్పాట్లలో భాగంగా ఏర్పాటు చేసిన లైటింగ్ నేమ్ బోర్డు ఒక్క సారిగా కింద పడటంతో భారీ ప్రమాదం తప్పింది.ఈ ఘటనలో ఒక భక్తుడు గాయపడగా, అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు.ఆ సమయంలో అక్కడ భక్తుల సంఖ్య తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పినట్లయిందని జాతరలో చర్చ సాగుతోంది. జంపన్నవాగు నుండి గద్దెలకు వెళ్లే ప్రధాన రహదారిలోని హరిత వై జంక్షన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అదే సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదన్న భయాందోళన భక్తుల్లో వ్యక్తమవుతోంది.లైటింగ్ నేమ్ బోర్డు కుప్పకూలిన ఘటనపై అధికారుల మధ్య సమన్వయం లోపించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదానికి గల కారణాలపై తక్షణమే స్పష్టత ఇవ్వాల్సిన అధికారులు, విషయం బయటకు తెలియకుండా తంటాలు పడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఘటన జరిగిన వెంటనే వీడియోలు తీయవద్దంటూ మీడియాను కాంట్రాక్టర్లు అభ్యర్థించారని ఆరోపణలువినిపిస్తున్నాయి. జాతర నిర్వహణలో జరిగిన నిర్లక్ష్యాన్ని గోప్యంగా ఉంచేందుకు అధికార యంత్రాంగం మంత్రాంగం నడుపుతోందన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి.ఈ ఘటనలో గాయపడిన ఎల్ల నర్సయ్య పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లైటింగ్ హోర్డింగ్ కుప్పకూలడానికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని ఆయన ఆరోపించారు. హోర్డింగ్ కింద ఇరుక్కున్న తనను అక్కడే ఉన్న పోలీసులు కాపాడలేదని, తన భార్య ఎంత బ్రతిమిలాడినా వారు కనికరం చూపలేదని వాపోయారు.తనను బయటకు తీసేందుకు పోలీసులు కాకుండా అక్కడున్న సుమారు 20 మంది భక్తులు మాత్రమే ముందుకొచ్చారని ఆయన తెలిపారు.ప్రమాదం జరిగిన సమయంలో పోలీసులు మానవత్వంతో వ్యవహరించ లేదన్న ఆవేదనను వ్యక్తం చేశారు.లైటింగ్ నేమ్ బోర్డులు ప్రభుత్వానివా..? ప్రైవేట్ వా? అన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. అవి ప్రైవేట్ నేమ్ బోర్డులు అయితే భద్రతా చర్యలు ఎందుకు తీసుకోలేదని, భక్తుల ప్రాణాలకు బాధ్యత ఎవరిదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పోలీసులు భక్తుల భద్రత కోసమే మేడారం జాతరలో ఉంటారా ? లేక కేవలం విధులకు పరిమితమా ? అంటూ క్షతగాత్రుడు ప్రశ్నించారు. లైటింగ్ నేమ్ బోర్డు కుప్పకూలడానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.అయితేఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# సరస్వతి మాతకు ఘనంగా అభిషేక పూజలు

## చదువుల తల్లికి అభిషేకాలు



**నర్సంపేట జనవరి 23 (ప్రజా జ్యోతి)** నర్సంపేట జనవరి 2026 శుక్రవారం రోజున అయ్యప్ప దేవాలయం శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం లో ఆలయ సేవ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆదేశాల మేరకు ఆలయ కమిటీ అధ్యక్షులు సైఫా సురేష్ కోశాధికారి దొడ్డ రవీందర్ సరస్వతి మాతకి మాఘ మాస తొలి శుక్రవారం వసంత పంచమి వేడుకల ఏర్పాటులో సరస్వతి మాత విగ్రహానికి ఆలయ అర్చకులు శివ అంకిత్ పూజ నిర్వహణలో పాలు పెరుగు తేనె నెయ్యి పలు రకాల పండ్లు పంచామృతం చే అభిషేక పూజలు నిర్వహించగా ఆలయం నుండి పలు రకాల పుష్పాలు నూతన వస్త్రాలు చే భక్తులు తీసుకువచ్చిన నూతన వస్త్రాలు రాత పుస్తకాలు కలములు విద్యార్థులు అలంకరించగా చదువుల తల్లి సరస్వతికి ఘనంగా పూజలు చేసి నైవేద్యం సమర్పించగా భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. పలు గ్రామాల భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని తమ పిల్లలకు తొలుత అక్షర విద్యాభ్యాసం ప్రారంభ పూజలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు, సైఫా సురేష్, దేవాలయ కోశాధికారి,దొడ్డ రవీందర్ దేవాలయ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి ,మల్యాల రాజు, దొడ్డ మనోహర్, రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, దేవాలయ సిబ్బంది దేశి రాము, సర్వేశం పలు గ్రామాల భక్తులు వివిధ పాఠశాలల కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బివిపి ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి



**వరంగల్ సిటీ, జనవరి 23(ప్రజాజ్యోతి):** భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం హనుమకొండ కె.ఎల్.ఎన్.రెడ్డి కాలనీలోని డఫోడిల్స్ హైస్కూల్లో సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా జరిపిన పోరాటాన్ని గుర్తుచేసారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా భారత మాత దాస్య శృంఖలాలు ఛేదించడానికి, తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దేశభక్తుడు సుభాష్ చంద్రబోస్ అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు డా.డి సుధీర్ కుమార్, కె. సత్యనారాయణ, డఫోడిల్స్ స్కూల్ కరస్పాండెంట్ వి.సి. రామారావు, చంచల్ అగర్వాల్, వివేకానంద్ ప్రసాద్ డా. స్నిగ్ధ, ప్రో. రామన్న, పింగిళి ప్రవీణ్ కుమార్, క్రిష్ణారెడ్డి మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

### చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అయిన బండారి జంపేయ్య, గోగుల దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు గజవెల్లి ప్రసాద్, చందు రాము, సంకినేని ఎల్లస్వామి,స్థానిక నాయకులు అయిన తెరాల యాకయ్య, కేతం ఎల్లయ్య, కన్నీబోయిన ఉప్పాలేయ్య, చిర్ర శ్రీనివాస్, బోయిన సమ్మక్క, కొండేటి సుజాత, కనుకుంట్ల లక్ష్మి, ఎండీ రజియా, గోగుల వెంకటాలక్ష్మి, కూరపాటి ముతేయ్య, తెరాల సధనందాం, కక్కర్ల చెంద్రయ్య, కనుకుంట్ల సంతోష్, బాలురాజు, రాజు మమ్మద్ రియాజ్, యాకారములు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మేజర్ గ్రామ సర్పంచ్ సయేంద్ర బిక్షపతిని సన్మానించిన రాష్ట్ర మాదిగ సంక్షేమ సంఘం గడ్డం యాదగిరి



**రాయపర్తి జనవరి 23 ప్రజా జ్యోతి** తెలంగాణా మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం నూతనంగా సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ లకు రవీంద్ర భారతి హైదరాబాద్ లో ఘన సన్మానం తెలంగాణా రాష్ట్ర మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గడ్డం యాదగిరి రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించారు.తెలంగాణా రాష్ట్రములో ఇటీవల స్థానికసంస్థల ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గంనుండి గెలుపొందిన సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ సన్మాన కార్యక్రమంలో భాగంగా రాయపర్తి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి ని హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా సన్మానం చేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్యే అరేపెల్లి మోహన్, దేవినేని సతీష్ మాదిగ మాదిగ మాదిగ సంక్షేమ సంఘము నాయకులు మరియు తెలంగాణా రాష్ట్రము నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

**నర్సంపేట జనవరి 23 (ప్రజా జ్యోతి)**



నర్సంపేట పట్టణానికి చెందిన తాబేటి శ్రీనివాస్ గౌడ్ కుమారుడు అభినవ్ గౌడ్ అనారోగ్యంతో శుక్రవారం మరణించడం జరిగింది. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అభినవ్ గౌడ్ పార్థీహ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్ నాయకులు కోల చరణ్ గౌడ్,మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, వేముల కట్టస్వామీ గౌడ్, వేముల సాంబయ్య గౌడ్, వేముల రవి గౌడ్, తాబేటి రాజేందర్ గౌడ్, రవి గౌడ్, తాబేటి శ్రీనివాస్ గౌడ్, వేముల సుదర్శన్ గౌడ్,బూర్గు శ్రీనివాస్ గౌడ్,మోకుదెబ్బ దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, తాబేటి ప్రవీణ్ గౌడ్,గండి లక్ష్మణ్ గౌడ్,గాదెగోని బిక్షపతి గౌడ్,మాధాసి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

### పశు వైద్యాధికారి సుధ

**రాయపర్తి జనవరి 23 ప్రజాజ్యోతి**

రాయపర్తి మండలం లోని బంధనపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం పశువులకు ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ సుధ ,వి ఏ ఎస్ పెరికవేడు డాక్టర్ కే .రాజు.డాక్టర్ వింధ్య గ్రామ ఉప సర్పంచ్ మంద అశోక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ ఇంట్లో పాడి పశువులు ఉండడం వలన కల్తీ లేని పాలను తాగొచ్చు అని ప్రతి ఒక్కరూ రోజుకు ఒక్క గ్లాస్ పాలు తాగడం వల్ల మనకు ఆరోగ్యంగా ఉంటామ ని తెలిపారు , కేవలం ఆడ దూడలు పుట్టే విధంగా తయారు చేసిన సెమెన్ గోపాల మిత్రుల వద్ద అందుబాటులో ఉంది .రైతులు సద్వినియోగించుకోగలరని దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు దాని ద్వారా ఆరోగ్యంగా ఉంటాయని, ఎద లక్షణాలు గుర్తించి ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుంది మరియు గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుంది కనుక గమనించి సరైన సమయంలో కృత్రిమ గర్భదారణ చేయించుకోవాలి అని. కావున రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ



గర్భధారణ చేయించాలి ,అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. ఈ శిబిరంనకు గోపాలమిత్ర సూపర్వైజర్ .ముజ్జిగ, అనిల్ రావు జి వి వో లక్ష్మణ్ ఓ ఎస్ బాధ్య. గోపాలమిత్రులు. చెవ్వల రమేష్, బానోతు.రమేష్ గ్రామ పాడి రైత రైతులు ఈ శిబిరంలోపాల్గొన్న పశువులకు చికిత్స అందించి వాటికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంజరిగింది. 62పశువులు రాగ 28ఎదకు రాని 29 దూడలకు నట్టల నివారణ మందులు 14 గర్భకోశ వ్యాధులు మరియు 19 పశువులకు సాధారణ చికిత్స అందించడం జరిగింది.

# బొడ్రాయికి తొలి బోనం సమర్పించిన కుమ్మర కులస్తులు

**వరంగల్ సిటీ, జనవరి 23(ప్రజాజ్యోతి):**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గ్రామ దేవత బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు నెహ్రూ కూడలిలో రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్.వై.ఎఫ్), ఉత్సవ కమిటీ మరియు రామాలయం వద్ద కొల్లూరి రిషినంద్ ట్రస్ట్, శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండు రోజుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సంప్రదాయ ఆనవాయితీ ప్రకారం రెండు చోట్ల తొలి బోనాన్ని కుమ్మర(శాలివాహన) కులానికి చెందిన భక్తులు సమర్పించారు. ప్రతి సంవత్సరం బొడ్రాయి దేవతకు మొదటి బోనం కుమ్మర కులస్తుల చేతుల మీదుగానే జరుగుతోంది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, డప్పు చప్పుళ్ళ నడుమ బోనాన్ని బొడ్రాయి వద్దకు తీసుకువచ్చారు. గ్రామ సుభిక్షం, పంటలు పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని బొడ్రాయి దేవతను ప్రార్థించారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా కుమ్మర కుల పెద్దలు మాట్లాడుతూ



గ్రామదేవతలకు తొలి బోనం కుమ్మరి కులస్తులు పెట్టడం అనాదిగా తరతరాలుగా వస్తున్నటువంటి ఆచారం. దానిని కొనసాగిస్తూనే నేటితరం వారు కూడా గ్రామదేవతలకు తొలి బోనం పెట్టి సర్వజనులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహనులు ఆవునూరి కుమారస్వామి, రవి, లక్ష్మీ, సుధాకర్, రమేష్, కుమార్, బిక్షపతి, శ్రీనివాస్, క్రిష్ణ, రాజు, మల్లేశం, రాజన్న, వెంకటేశం, దేవేందర్, మోహన్, సురేష్, హరీష్, వంశీ, వీరేశం మరియు ఆర్ వై ఎఫ్ బాధ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతులు వినియోగించుకుని

# విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి




సమావేశం ముఖ్య ఉద్దేశం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు కల్పించిన ఫండ్స్ గురించి వసతుల గురించి విద్యా వ్యవస్థలో మార్పుల గురించి పేరెంట్స్ కి వివరించారు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న వార్షిక పరీక్షలకు విద్యార్థులను పేరెంట్స్ సన్నద్ధం చేయుట గురించి తల్లిదండ్రులతో

విద్యార్థుల భవిష్యత్తు కోసమై ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రిన్సిపల్ బి శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం కళాశాల ప్రిన్సిపాల్, బి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్ శ్రీకృష్ణ ఆదిత్య ఆదేశానుసారం కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థులను అతిథులుగా పిలిచి సన్మానించారు. ఈ

చర్చించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీదేవి మాట్లాడుతూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కల్పించిన వసతులు ఫండ్స్ ఇచ్చినందుకు కమిషనర్ కృష్ణ ఆదిత్య కు ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాలలో పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ క్రమశిక్షణ తో చదువుకొని ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీదేవి పేరెంట్స్ కళాశాల లెక్చరర్స్ నాన్ టీచింగ్ స్టాఫ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# బెల్లం అమ్మకాలలో నర్సంపేట టాప్‌వన్‌గా నిలుస్తుందా

**నర్సంపేట జనవరి 23 (ప్రజాజ్యోతి)**



నర్సంపేట సమ్మక్క సారలమ్మ జాతర ముసుగులో నర్సంపేట పట్టణంలోని పలు కిరాణా దుకాణాలలో భారీ మొత్తంలో గుడుంబా తయారీకి అవసరమైన ముడి సరుకులు విక్రయిస్తు నర్సంపేట పట్టణాన్ని టాప్ వన్‌లో నిలిపినట్లు ప్రజల ఆరోపిస్తు న్నారు గుడుంబా తయారీకి అవసరమగు పటిక బహిరంగ బహిరంగంగానే అమ్ముతున్నట్లు స్థానికులు చెప్తున్నారు. జాతర ముసుగులో అక్రమంగా బెల్లం పట్టికి పట్టపగలే విక్రయిస్తున్న దుకాణాలను నియంత్రించలేని పరిస్థితిలో సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. అని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే గుడుంబా ఏరులై పారుతుందని ప్రజల ఆరోపిస్తున్నారు.

## జాతర పనులను పరిశీలించిన తహసిల్దార్

**చిట్యాల (ప్రజాజ్యోతి) జనవరి 23**



మండలంలోని వెంచరామిపూరేడు గుట్ట మినీ మేడారం జాతర పనులను శుక్రవారం తాసిల్దార్ ఇమామ్ బాబా షేక్ పరిశీలించారు జాతర పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ నాయిని స్వామి, రాజేశ్వరి, పాలెం తిరుపతి, కల్లపెల్లి చిన్న సమ్మయ్య, ఏదుల లక్ష్మపతి, మాజీ సర్పంచ్ కచ్చు శీను, లింగారావు కుమార్, లక్ష్మీపతి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టీఆర్పీ పార్టీలో బారి చేరికలు



**భూపాలపల్లి రూరల్ జనవరి 23 ప్రజాజ్యోతి**

దూదేకులపల్లి గ్రామంలో వివిధ పార్టీల నాయకులు టిఆర్పి పార్టీలో చేరారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో దూదేకులపల్లి గ్రామంలో పార్టీ జెండా గద్దె ప్రారంభోత్సవం మరియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి టిఆర్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పాల్గొని జెండా గద్దెను ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులతో కలిసి జెండాను ఎగరవేశారు.అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో త్వరలోనే టిఆర్పి జెండా గద్దెలు ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి గడపకు టిఆర్పి అజెండా చేరే విధంగా కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కుల కోసం ఏర్పడిన ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని పేర్కొంటూ, బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. పార్టీ గుర్తు కత్తెరను ప్రతి గడపకు చేరేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. 2028లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వచ్చి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారిని ముఖ్యమంత్రిగా చేయడమే మన లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకు తొలి అడుగుగా భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మన పార్టీ అభ్యర్థిగా మనం గెలిచి పార్టీ అధినేతకు బహుమతిగా అందించాలని, ఈ దిశగా అందరూ ఐక్యంగా కృషి చేయాలని రవి పటేల్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్ సామల శ్రీలత మడే సంతోష్ శ్రీకాంత్ ప్రణీత్ మామిడి శ్రీకాంత్ దూదేకులపల్లి గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రౌడీ షీటర్‌కు బహిష్కరణ ఉత్తర్వులు



**వరంగల్ సిటీ, జనవరి 23(ప్రజాజ్యోతి):**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ యొక్క శాంతి భద్రతల పరిరక్షణ పరిరక్షణలో నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన రౌడీషీటర్? వంచనగిరి సురేష్ అలియాస్ కోతి సురేష్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి బహిష్కరణ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగిస్తున్న రౌడీషీటర్ వంచనగిరి సురేష్ అలియాస్ కోతి సురేష్ (31) పై హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లి (వరంగల్ మెట్రోపాలిటన్ ఏరియా పోలీస్ చట్టం, 2015) లోని సెక్షన్ 26(1) ప్రకారం ఆరు నెలలు బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. ఈ ఉత్తర్వుల జారీ అనంతరం మిల్స్ కాలని ఇన్స్ స్పెక్టర్ బొల్లం రమేష్, ఎస్ఐ మిథున్ నిందితుడు కోతి సురేష్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దులో సీపీ జారీచేసిన ఉత్తర్వులను అందజేశారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్?కు చెందిన వంచనగిరి సురేష్ రౌడీషీటర్?గా గుర్తించబడిన వ్యక్తి కాగా, అతనిపై గతంలో పలు తీవ్రమైన నేర కేసులు నమోదై ఉన్నాయి. ఆయా కేసులు ప్రజలలో భయాందోళనలను సృష్టిస్తూ, శాంతియుత జీవన విధానానికి ఆటంకం కలిగించినట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇతని అక్రమ కార్యకలాపాల కారణంగా ప్రజలు ఫిర్యాదులు చేయడానికి కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అతనికి కారణాలు చూపించాలని నోటీసు జారీ చేయగా, సంబంధిత అధికారుల ఎదుట హాజరుకాలేదు. ఎలాంటి వ్రాతపూర్వక వివరణ ఇవ్వకపోవడంతో, అతని వైఖరి ప్రజా శాంతికి ముప్పుగా మారిందని నిర్ధారణకు వచ్చారు. అందువల్ల ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని వంచనగిరి సురేష్?ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి ఆరు (6) నెలల కాలానికి వెంటనే బయటకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయి. కోర్టు హాజరు కోసం మాత్రమే ముందస్తు అనుమతితో కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించేందుకు అనుమతి ఇవ్వబడుతుంది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా నేరాలపై సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా ముగిసిన బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**- భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా బోనాలు ఉత్సవాలు**

**- హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ఇతర ప్రముఖులు**



**వరంగల్ సిటీ, జనవరి 23(ప్రజాజ్యోతి):**
నగరంలోని 42వ డివిజన్లో గల రంగశాయిపేటలో నిర్వహిస్తున్న గ్రామదేవత బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడుతూ శుక్రవారం ఘనంగా ముగిశాయి. స్థానిక నెహ్రూ కూడలి వద్ద బొడ్రాయి కి రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్ వై ఎఫ్), ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో మరియు రామాలయం వద్ద గల బొడ్రాయికి కొల్లూరి రిషినంద్ మెమోరియల్ ట్రస్ట్, శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు కొనసాగిన ఈ ఉత్సవాలు గ్రామమంతా భక్తి, ఉత్సాహం, పండుగ వాతావరణాన్ని నింపాయి. ముఖ్యంగా బోనాలు ఉత్సవాలు అత్యంత ఘనంగా జరగడం విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మరియు స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఇతర ప్రముఖులు హాజరై బొడ్రాయిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వార్షికోత్సవం సందర్భంగా మొదటిరోజు తెల్లవారుజామునే బొడ్రాయి నాభిశిల భూలక్ష్మి, శ్రీ లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు నిర్వహించిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రెండో రోజు మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, తలపై బోనాలు మోసుకొని గ్రామ దేవత వద్దకు చేరుకొని అమ్మవారికి సమర్పించడం ఉత్సవానికి ప్రత్యేక శోభను చేకూర్చింది. డప్పులు, చిందుల నడుమ జరిగిన బోనాల ఊరేగింపు గ్రామ వీధుల్లో సాగింది. భక్తుల జయజయధ్వానాలు, అమ్మవారి నామస్మరణతో గ్రామమంతా మార్మోగింది. చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామస్తులంతా ఉత్సవాల్లో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. అమ్మవారి కృపతో గ్రామానికి మంచి వర్షాలు, పంటలు, ఆరోగ్యం, శాంతి నెలకొనాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్ వై ఎఫ్ బాధ్యులు మాట్లాడుతూ బొడ్రాయి అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో సుఖసంతోషాలు, సమృద్ధి, ఐక్యత మరింత పెరుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వార్షికోత్సవ వేడుకలు తరతరాలకు సాంప్రదాయంగా కొనసాగాలని, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలవాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఆర్ వై ఎఫ్ సభ్యులు, ఉత్సవ కమిటీ బాధ్యులు గ్రామ ప్రముఖులు మహిళలు, యువకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సరీలోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

**లింగాల గణపురం జనవరి 23 (ప్రజాజ్యోతి):**
మండలంలోని నెల్లుట్ల గ్రామం పంచాయతీ నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నర్సింగా రామకృష్ణ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ మెంబర్స్ కొయ్యడ అనిల్ గౌడ్, తాండ్ర భరత్, కారాబార్ చెరుకు అజయ్ పి ఎస్ సి ఎస్ ?డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి దామెర నాగరాజ, నర్సింగ రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, కొయ్యడ రామలింగం,కొత్తకొండ గంగాధర్, నల్ల శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు




## హెల్త్ క్యాలెండర్ ఆవిష్కరణ

**చిట్యాల( ప్రజాజ్యోతి)జనవరి 23**



తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ క్యాలెండర్ ను శుక్రవారం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిం డెంట్ డాక్టర్ అల్లాడి శ్రీకాంత్ ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ క్రాంతి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్కూరి నరేందర్ జాయింట్ సెక్రెటరీ అంకం కిషోర్. నర్సింగ్ గ్రేడ్ 2 అధికారి దేవిక. హెడ్ నర్స్ విజయకుమారి బిట్ల రమణ. సాదా స్వామి. చంద్రశేఖర్. బిక్షపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ఘనంగా జన్మదిన వేడుకలు

**నర్సంపేట టీ టీడీపీ ఇంచార్జ్ అడప నర్సింగరావు**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు యువ గళం రథసారధి నారా లోకేష్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలుగు ప్రజలు కోరుకుంటున్నారు. నర్సంపేట తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఇంచార్జి అడపా నర్సింగరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట టీటీడిపి ఇన్చార్జి అడప నర్సింగరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సమస్యలు పరిష్కరించారు ఐటీ రంగంలో ఎన్నో కంపెనీలు తెచ్చి నిరుద్యోగులను ఆదుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు కొక్కు జంపయ్య పార్టీ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, అల్లాడి వెంకట్ నారాయణ, పంచమర్తి రామారావు తోట వెంకన్న తిరుపతిరెడ్డి,వెంకన్న,రాజు మండల సదానందం,తదితరులు పాల్గొన్నారు

## మద్దులపల్లి గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటు చేయాలి: సర్పంచ్ సరిత వినతి

**కాళేశ్వరం జనవరి 23(ప్రజా జ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ సరిత కోరారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌరవనీయులు కోట రాజబాబు గారిని సర్పంచ్ సరిత మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.uగ్రామానికి గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతిపెట్టగా, స్పందించిన చైర్మన్ కోట రాజబాబు సానుకూలంగా స్పందించి, అవసరమైన సామాగ్రి మరియు పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మద్దులపల్లి గ్రామ సర్పంచ్ సరితకు చైర్మన్ కోట రాజబాబు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.

## సిద్ధార్థ హై స్కూల్లో వసంత పంచమి వేడుకలు

**చెన్నారావుపేట జనవరి 23 ( ప్రజాజ్యోతి)**



చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్?లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పూజలు జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జ్ఞానప్రదాయిని అయిన అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయు లు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి మహిళ వ్యాపార పరిశ్రమ వేత్తగా

# అభివృద్ధి చెందడమే సీఎం లక్ష్యం

**మహిళల అభ్యున్నతికి 40 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**





పాలకుర్తి జనవరి 23 ప్రజాజ్యోతి

మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి తో వ్యాపార పారిశ్రామికవేత్త లుగా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 47 లక్షలతో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ భోజనశాలను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో డిఆర్డి ఓపిడి వసంత ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ లతో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళ అభివృద్దే తెలంగాణ ప్రగతికి దిక్సూచి నినాదంతో సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని,అందులో భాగంగానే రాష్ట్ర చరిత్రలోనే గుర్తింపు ఉండే విధంగా పాలకుర్తిలో నిర్మించిన ఫంక్షన్ హాల్ ను మహిళా సంఘాలకు అప్పగించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మహిళ అభివృద్ధికి నిదర్శనం అన్నారు. మహిళ లందరినీ కోటీశ్వరులను చేసి పారిశ్రామిక వ్యాపారవేత్త లుగా తీర్చి దిద్దాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు 40 వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందించారని తెలిపారు. రాబోవు రెండు ఏళ్లలో 60 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించి ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మహి ళలు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. డ్వాక్రా సంఘాల్లో మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు పదిలక్షల రుణ సహాయాన్ని అందిస్తున్నామని, పదిలక్షల రుణ సహాయం లో నాలుగు లక్షలు రాయితీ ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్ లు అందించేందుకు మహిళా సంఘాల కి అవకాశం కల్పించామనితెలిపారు. మేడారం జాతరలో వ్యాపారాలు నిర్వహించేందుకు మహి ళలకు ప్రాధాన్యత కల్పించా మని తెలిపారు.

ప్రమాదవ శాత్తు మృతి చెందితే మహిళా కుటుంబాలను ఆదుకు నేందుకు 10 లక్షల ప్రమాద బీమా తో పాటు రెండు లక్షల రుణబీమాను అందించి నామని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 5000 మంది మహిళలకు 45 కోట్ల ప్రమాద బీమాను అందించా మని తెలిపారు. మత్స్యకార మహిళలకు చేపల వ్యాపారం చేసుకునేందుకు మొబైల్ వాహనాలను అందిస్తామని తెలిపారు. బాల్య వివాహాలు చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష తప్పదని మహిళలు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఆర్డీఓ వెంకన్న, జిల్లా అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## మహిళలపై మనువాదపు దాడులను వ్యతిరేకించాలి

**ఐద్వా మండల నాయకు రాలు పనికర శ్రీలత పనికర పద్మ**



పాలకుర్తి జనవరి 23 / ప్రజాజ్యోతి

మహిళలపై మనువాదపు దాడులను వ్యతిరేకించాలని ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా మండల నాయకురాలు పనికర శ్రీలత, పనికర పద్మ తెలిపారు. శుక్రవారం మండ లంలోని గూడూరు గ్రామంలో ఈనెల 25 నుండి 28 లో హైదరాబాదులో 14 వ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లా డుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ వారిపై దాడులు దౌర్జన్యాలు తగ్గడం లేదన్నారు మను వాదపు భావాజాలం కారణంగా మహిళలపై రోజురోజుకీ దాడులు పెరుగుతున్నాయని,ఐద్వా పోరాటాల ఫలితంగా మహిళలకు అనేక చట్టాలు హక్కులు లభించాయని అయినప్పటికీ మహిళలపై హింస తీవ్రమవు తుంద న్నారు. కేంద్ర ప్రభుత్వం 33% మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడంలో విఫలమైందని వెంటనే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం,అశ్లీలత వంటి సామాజిక రుగ్మతలే కారణమని వాటి నియంత్రణ కు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గృహ హింస చట్టం, ఆస్తి హక్కు చట్టం, మహిళలకు రిజ ర్వేషన్లు ఐద్వా ఉద్యమాల ఫలితమే అని తెలిపారు. మహిళల అభ్యున్నతికి భవిష్యత్తు ఉద్యమాలకు సంబంధించిన తీర్మానాలు జాతీయ మహాసభల్లో ప్రవేశపెడతామని తెలి పారు. మహిళలపై పెరుగుతున్న హింస, అణిచివేతలకు వ్యతిరేకంగా మహిళలను చైతన్య పరచడం కోసం జరుగుతున్న భారీ బహిరంగ సభకు జాతీయ నాయకులు హాజరవుతున్నారని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు పనికర శ్రీలత, బెల్లి విజయ, గద్దె వెంకటమ్మ, నక్క సంపూర్ణ, కందుల స్వప్న, నాయిని ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన బియస్సార్ చైర్మన్ సంపత్ రావు

రాయపర్తి జనవరి 23 ప్రజాజ్యోతి



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జిట్టబోయిన చిన్న సోమన్న కుటుంబ సభ్యులను శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బి ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత భోగేల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం అందించారు. వారికి 25 కేజీల బియ్యం, 5 కిలోల నూనె కాన్ , ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఆర్ అధినేత భోగెల్లి సంపత్ రావు, బి ఆర్ ఎస్ మండల పార్టీ కార్యదర్శి పూస మధు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ సోమేశ్వరరావు, రాయపర్తి మండల గౌడ సంఘం అధ్యక్షుడు పులి సోమయ్య, పూస వెంకటేశం, ఎండి బషీర్, హుస్సేన్, ఉడుత గట్టు మల్ల జున్న కుమార్, రాచకొండ సోమయ్య ఎం డి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

### తాడి చెట్టు పైనుంచి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

కొడకండ్ల, జనవరి 23 (ప్రజాజ్యోతి) :



మండలంలోని ఏడునూతుల గ్రామానికి చెందిన పొడిశెట్టి లింగయ్య గౌడ్ వృత్తి రీత్యా కల్లుగీత కార్మికుడు రోజువారి వృత్తిలో భాగంగా శుక్రవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలు జారి పడటంతో తీవ్రగాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, ఏడునూతుల గ్రామ గౌడ సొసైటీ అధ్యక్షుడు ఎలికట్టే సోమయ్య గౌడ్, గౌడ కుల సంఘ నాయకులు కోరారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరుదీక్ష విజయవంతం

**జిల్లా ఉద్యమ కళాకారులు. గుగ్గిళ్ళ ఎల్లన్న**




పాలకుర్తి జనవరి 23 ప్రజాజ్యోతి

ఉద్యమ కళాకారుల సంగం రాష్ట్ర కమిటీ ఆధ్వ ర్యంలో కళాకారుల పోరు దీక్ష" ఇందిరా పార్క్ ధర్నా చౌక్ హైదరాబాద్ లో మంగళ వారం విజయవంతం జరి గిందని జిల్లా ఉద్యమ కళా కారులందరికీ కృతజ్ఞతలని గుగ్గిళ్ళ ఎల్లన్న బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లన్న మాట్లాడుతూ ఉద్యమ కళాకారుల తెలం గాణ రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర వహించిన ఉద్యమ కళాకారులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వంలో సాంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి శివాజీ, పిల్లుట్ల ఉమాపతి, గడ్డం రాజు, షాపల్లి రమేష్, చట్ల కుమారస్వామి గౌడ్, కొండ్ర వెంకట్,బూరుగు రవి గౌడ్, నక్క లింగన్న యాదవ్, కరెల్లి సంపత్, దప్పు సునీల్, దామెర లావణ్య, కానుగంటి కవిత, మునిగాలరజిత,మచ్చ రేష్మ, గంగరబోయిన మౌనిక, ముచ్చెనపల్లి సంధ్య,పంగా ఆంజనేయులు, మల్లేష్, గజవెల్లి రాజశేఖర్, ఎ శైలజ, ముచ్చర్ల పెల్లి రవి, మేడ స్వామి, పండ్ల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపేట పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**చెన్నారావుపేట జనవరి 23 (ప్రజా జ్యోతి)**



చెన్నారావుపేట మండల పరిధిలోని పాపయ్యపేట ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి వేడుకలను పురస్కరించుకుని చదువుల తల్లి సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పత్తి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు.ప్రతిభ, ప్రజ్ఞ, వాక్ సంపద సరస్వతీ దేవి అనుగ్రహం వల్లనే కలుగుతాయని శాస్త్రాలు చెబుతున్నా యని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఆయుధాల కంటే విద్య గొప్పదని, అందుకే అమ్మవారిని పుస్తక రూపంలో పూజిస్తామని పేర్కొన్నారు.వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయడం వల్ల పిల్లలకు మంచి విద్యాబుద్ధులు లభిస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, బాలు, స్వరూప, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**చెన్నరావుపేట జనవరి 23 (ప్రజా జ్యోతి)**



చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎం.పి.పి.ఎస్ పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఓటు హక్కు ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులు అధికారులు అవగాహన కల్పించారు.ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నమూనా పోలింగ్ కేంద్రాన్ని విద్యార్థులు ఆసక్తిగా గమనించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు.ఓటు హక్కు ఆవశ్యకతను తెలియజేసేలా గోడలపై ఉన్న విద్యా చిత్రాల ముందు విద్యార్థులతో చర్చించారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడుతామని ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఎంఆర్సిలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు



**చెన్నారావుపేట జనవరి 23 (ప్రజాజ్యోతి)**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్ సి (వీ=జ) కార్యాలయంలో హైస్కూల్ స్థాయి విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ ఆధ్వర్యంలో వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ బైరి సరళ మాట్లాడుతూ...ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని విద్యార్థులకు వివరించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, తల్లిదండ్రులు, పెద్దలు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికలు ప్రజాస్వామ్య విజయానికి పునాది,స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలే ప్రజాస్వామ్య బలం అనే అంశాలపై విద్యార్థులు ఉత్సాహంగా పోటీ పడ్డారు.పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థుల వివరాలను ఎంఈఓ ప్రకటించడం జరిగింది.వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి- మహమ్మద్ ఆయేషా ముస్కాన్ (మోడల్ స్కూల్, అమీనాబాద్)ద్వితీయ బహుమతి- కె.సుష్మిత (కేజీబీవీ, చెన్నారావుపేట) గెలుచుకున్నారు.ఉపన్యాస పోటీలలో ప్రథమ బహుమతి-కె. నిత్య (హైస్కూల్, ఉప్పరపెల్లి)ద్వితీయ బహుమతి- బి.రాజేందర్ (హైస్కూల్, జల్లి) గెలుచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, యశోద, ఎం.ఆర్.సి సిబ్బంది స్వప్న, అశోక్, యాదగిరి, సిఆర్ పి లు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిట్ పేరుతో బిఆర్ఎస్ నాయకుల టార్గెట్

### -పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే

**నర్సంపేట జనవరి 23 (ప్రజాజ్యోతి)**



రాష్ట్రంలో పరిస్థితి చూస్తుంటే పరనిండా ఆత్మశృతి లా జరుగుతుందని అనిపిస్తుంది పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయాన్ని ఓర్వలేక పోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ ను శికండి లాగ వాడుతున్నారు. ఎన్నికల ముందు బిఆర్ఎస్ ను వేదించడానికి నక్కజిత్తుల రాజకీయం చేస్తున్నారు రాహుల్ గాంధీ, సోనియా గాంధీకి నేషనల్ హేలార్డ్ కేసులో నోటీసులు ఇస్తే వేధింపులు అన్నారు.. మరి కేటీఆర్ కు ఇచ్చింది వేదించడానికి కాదా? రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కేసులు, విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు.కేసీఆర్ ను ఎలా అవమానించాలి అనే కోణంలో విచారణలు జరుగుతున్నాయి.ఈ – ఫార్ములా రేసు కేసులో కేటీఆర్ ను దొషిగా చూపే ప్రయత్నం జరుగుతుంది.కేసీఆర్ నిషాన లేకుండా చేసే కుట్ర ఈ ప్రభుత్వం చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు దృష్టి అంతా కేసీఆర్ ఉంటే... మా దృష్టి అంతా ప్రభుత్వ వైఫల్యాలా పై ఉంటుంది.మంత్రుల మధ్య గొడవలు, గన్నులు పెట్టి భేదిరిస్తున్నారు, పేదల భూములు లాకుంటున్నారు ఇలాంటి అంశం పై సిట్ వేయాలి సీఎం కు తెలియకుండా సిట్ వేశారు అన్నారు... మరి ట్యాపింగ్ లో మంత్రుల జోక్యం ఎలా ఉంటుంది బిఆర్ఎస్ నాయకులను టార్గెట్ గా సిట్ పేరుతో వేదిస్తున్నారు. మీరు ఎన్ని రకాల ఇబ్బందులు పెట్టిన ప్రజల పక్షాన ప్రశ్నిస్తాం

## తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని కూల్చివేసిన వారిపై కేసు నమోదు చేయాలి

### ప్రజాసంఘాల నాయకులు

**మహాముత్తారం,జనవరి 23. ప్రజాజ్యోతి**



యామన్ పల్లి కూడలిలో 2023లో నిర్మాణం చేసిన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని గతవారం ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్లు కూల్చివేయగా వారిపై కేసు నమోదు చేయాలని ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం యామన్ పల్లి చౌరస్తాలో రాస్తారోకో చేపడుతున్నట్లు తెలంగాణ ఆ సంఘటిత కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఐత బాపు తెలిపారు. అమరవీరుల స్తూపం నిర్మాణం చేసే వరకు విడతల వారి కార్యక్రమాన్ని చేపడతామని అన్ని కుల సంఘ నాయకులు రాజకీయ పార్టీ నాయకులు జరగబోయే ఉద్యమంలో పాల్గొని సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీక కిరణ్ అజ్మీర పూల్ సింగ్ సింగ్ నాయక్, లింగమల్ల సడవలి రావు,రామగిరి రాజు, పుల్యాల సురేష్,కాసర్ల రాజ్ కుమార్, దుర్గేష్ లు పాల్గొన్నారు.

## జనగామలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 23 (ప్రజాజ్యోతి) :**



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జనగాం మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, స్థానిక శాసనసభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. జనగామ బైపాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఫౌంటెన్ శిల్పాలను, బస్టాండ్ చౌరస్తా జంక్షన్ వద్ద ఉన్న సూర్య నమస్కారాల శిల్పాలను ఆవిష్కరించారు. అనంతరం బతుకమ్మ కుంటలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను, మరమ్మతులు, పునరుద్ధరణ పనులు పూర్తి అయిన ఆర్ అండ్ బి బంగ్లాను, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డివో గోపి రాం, జడ్పీ సీఈఓ మాధురి షా, మున్సిపల్, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మద్ది మేడారం జాతరను విజయవంతం చేయండి

### గోడపత్రికను విడుదల చేసిన బజ్జు తండా సర్పంచ్ జాటోతు రవి




**నల్లబెల్లి, జనవరి 23( ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి శివారులో త్వరలో ప్రారంభం కానున్న శ్రీ మద్ది మేడారం సమ్మక్క.సారలమ్మ జాతరను భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బజ్జు తండా సర్పంచ్ జాటోతు రవి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 28 నుండి 31వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జాతర అత్యంత వైభవంగా జరగనుందని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. వనదేవతల ఆశీస్సులు అందరికీ ఉండాలని, భక్తులు క్రమశిక్షణతో దర్శించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై వరంగల్ పోలీసుల అవగాహన కార్యక్రమం

**అందరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరండి : ఎస్సై రాజేష్ రెడ్డి**



**చెన్నారావుపేట జనవరి 23 (ప్రజాజ్యోతి)**
రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చెన్నారావుపేట పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే ఉద్దేశంతో Arrive Alive (క్షేమంగా ఇంటికి చేరండి) అనే నినాదంతో కూడిన ప్రచార పోస్టర్‌ను పోలీసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ....వాహనదారులకు పలు కీలక సూచనలు చేశారు. వాహనం నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడటం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరి కంటే ఎక్కువ మంది ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, అది ప్రమాదకరం అని తెలిపారు. అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని, వేగ పరిమితిని పాటించాలని సూచించారు. మీ కుటుంబం మీ కోసం ఎదురుచూస్తుందని గుర్తించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే అభివృద్ధిపై
# బహిరంగ చర్చకు రావాలి: కాంగ్రెస్ నేతల సవాల్



**వర్ధన్నపేట జనవరి 23, ప్రజాజ్యోతి**
కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు, అసత్య ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా మండిపడ్డాయి. శుక్రవారం వర్ధన్నపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్?లో కాంగ్రెస్ నాయకులు తుల్లా రవి, మన్యం బాబురావు బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. పదవ తరగతి ఫెయిల్ అయిన వారు.. గోల్డ్ మెడలిస్ట్?ను విమర్శిస్తారా? ఈ సందర్భంగా జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు తుళ్ల రవి మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకుల వాదనల్లో పసలేదని, కేవలం ఉనికి చాటుకోవడానికే గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. "పదవ తరగతి కూడా పాస్ కాని ఒక నాయకుడు, గోల్డ్ మెడల్ సాధించిన విద్యావంతుడైన శేఖర్ రావును విమర్శించడం హాస్యాస్పదం" అని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో వర్ధన్నపేటలో ఒక్క ఇళ్లయినా ఇచ్చారా అని ప్రశ్నిస్తూ, ఒక్క ఇల్లు ఇచ్చినట్లు నిరూపిస్తే తాము రాజకీయ సన్యాసం తీసుకుంటామని సవాల్ విసిరారు. కాంగ్రెస్ నాయకులపై దాడులకు దిగితే కాంగ్రెస్ కార్యకర్తలు పారాచూట్ సైనికుల్లా విరుచుకుపడతారని హెచ్చరించారు.

**అంబేద్కర్ సెంటర్ వద్ద బహిరంగ చర్చకు రావాలి**
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇబ్బంది కలుగుతోందని బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంలో నిజం లేదని, దమ్ముంటే రేపు మధ్యాహ్నం 1 గంటకు అంబేద్కర్ సెంటర్ వద్దకు బహిరంగ చర్చకు రావాలని తుల్లా రవి సవాల్ విసిరారు. ఎర్రబెల్లి అహంకారానికి ప్రజలే బుద్ధి చెబుతారు: మన్యం బాబురావు శేఖర్ రావు భూ కబ్జాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే శేఖర్ రావు భూమి కొనుగోలు చేశారని గుర్తు చేశారు. ఎర్రబెల్లి అసమర్థత వల్లే గురుకుల పాఠశాలలు మండలానికి దూరంగా వెళ్ళిపోయాయని ఆరోపించారు. "26 ఏళ్ల యువతి యశస్విని రెడ్డి చేతిలో ఓడిపోయిన చరిత్ర ఎర్రబెల్లిది. పాలకుర్తిలో ఓడిపోయి, ఇక్కడ దళిత నియోజకవర్గంలో మీకేం పని?" అని ప్రశ్నించారు. ఒక న్యాయవాదిని అగౌరవపరచడం బీఆర్ఎస్ నీచ రాజకీయాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేస్తున్న అభివృద్ధి పనులే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి. వర్ధన్నపేట నియోజకవర్గంలో 12కి 12 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. బురద చల్లే రాజకీయాలు మానుకోకపోతే బీఆర్ఎస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఎంజీఎం హైస్కూల్‌లో శ్రీ వసంత పంచమి దినోత్సవ వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 23**
గణపురం మండలం చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ నందు సర్వవిద్యలకు ఆధారం సకల శాస్త్రాలకు మూలం సరస్వతి దేవి అమ్మవారి జయంతి ని పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు యాజమాన్యం శాస్త్రోక్తంగా పండితుల సమక్షంలో అష్టోత్తర శతనామాలతో ఘనంగా పూజ నిర్వహించారు. అందులో భాగంగా కొత్తగా ప్రవేశం పొందిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేపించి తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా పూజలో పాల్గొని చదువుల తల్లి దీవెనల కోసం అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ మా పాఠశాలలో ప్రతి సంవత్సరం శ్రీ వసంత పంచమి రోజు సరస్వతి దేవిని కొలిచి విద్యార్థులకు సకల శుభాలు కలిగే విధంగా వారి జీవితంలో ఉన్నత ఆశయాలు చేరేవిధంగా పూజ నిర్వహించి ప్రతి విద్యార్థికి ఒక నోట్ బుక్, పెన్, పెన్సిల్ అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్,యాకేష్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన తోటి జర్నలిస్టులు



**కొడకండ్ల, జనవరి 23 (ప్రజాజ్యోతి) :**
కొడకండ్ల మండలం నమస్తే తెలంగాణ విలేకరి దండంపెల్లి శ్రీనివాస్ నాయనమ్మ దండంపల్లి లక్ష్మి (88) ఇటీవల మరణించడంతో శుక్రవారం దశదిన కర్మ సందర్భంగా స్థానిక విలేకరులు దశదిన కర్మలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బాల్నె వెంకన్న, బాకీ సోమయ్య, నేతి ఉపేంద్, మేరుగు సోమేశ్వర్, నర్మెట శేఖర్, జిలకర కృష్ణాకర్, నర్మెట శ్రీనివాస్, విరదాస్ నవీన్, జవ్వాజి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్దుంపురంలో మొసలి కలకలం

**సురక్షితంగా బంధించిన అటవీశాఖ అధికారులు**

**చెన్నారావుపేట జనవరి 23 (ప్రజా జ్యోతి)**



ముగ్దుంపురం గ్రామంలో శుక్రవారం ఒక మొసలి ప్రత్యక్షమవ్వడం స్థానికంగా కలకలం రేపింది. గ్రామ సమీపంలో మొసలి సంచరిస్తుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అటవీశాఖ అధికా రులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సరిత సోమిరెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సోమ యోగేష్ తమ బృందంతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. డ్రైవర్ శివ సహకారంతో మొసలిని బంధించేందుకు చాకచక్యంగా వ్యవహరించారు. ఎవరికీ ఎటువంటి హాని కలగకుండా, అత్యంత నైపుణ్యంతో ఆ మొసలిని అటవీశాఖ సిబ్బంది పట్టుకున్నారు. ఈ రెస్క్యూ ఆపరేషన్?లో ముగ్దుంపురం గ్రామ నివాసి గొర్రె రవి అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించారు. పట్టుబడిన మొసలిని సురక్షితంగా వాహనంలో తరలించి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సురక్షితమైన జలవనరుల్లోకి విడిచిపెట్టనున్నట్లు అధికారులు తెలిపారు. సకాలంలో స్పందించి మొసలిని పట్టుకున్న అటవీశాఖ అధికారులకు సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశ వర్కర్ దూషించిన ఘటనపై
# డిప్యూటీ డిఎంహెచ్ ఓ విచారణ

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 23**



గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ వర్కర్ రమ బాలింతను వారి కుటుంబ సభ్యులను దూషించిన ఘటనపై శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ దేవేందర్ లు విచారణ జరిపారు. స్థానిక వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష సమక్షంలో ఆశా వర్కర్ తో పాటు కలెక్టర్ డిఎంహెచ్ ఓ కు ఫిర్యాదు చేసిన శివశంకర్ కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఘటనను ఫిర్యాదుదారుడైన శివశంకర్ కుటుంబ సభ్యులు అధికారులకు వివరించారు. అదేవిధంగా ఆశ వర్కర్ రమ నుండి కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. యువర్గాని నుండి వివరాలు సేకరించిన అధికారులు ఆశ వర్కర్ రమ ను లిఖితపూర్వకంగా లేక ఇవ్వాలని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా వైద్య సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు.

# ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్‌కు 100 శాతం నమోదు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్ జనవరి 23 (ప్రజా జ్యోతి)**
వరంగల్ జిల్లాలో ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ నమోదు ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ చార్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి (డీఎస్సీడీవో), జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరంగల్ జిల్లాకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ కింద 2,421 మంది విద్యార్థుల లక్ష్యం నిర్దేశించ బడగా, ఇప్పటి వరకు కేవలం 40 శాతం మాత్రమే నమోదు పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన అర్హులైన విద్యార్థులందరినీ గుర్తించి, 100 శాతం నమోదు సాధించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్సీ విద్యార్థుల వివరాలను సేకరించి మండల విద్యాధికారులకు నివేదికలు అందించాలని ఆదేశించారు. ఆ వివరాల ఆధారంగా విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, ఆధార్?తో అను సంధానమైన బ్యాంక్ ఖాతా సిద్ధం చేసుకుని, మీ సేవ కేంద్రాల ద్వారా ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్?కు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 9వ మరియు 10వ తరగతులు చదువుతున్న ఎస్సీ విద్యార్థులందరూ ఈ పథకానికి అర్హులని, ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి రూ.3,500 స్కాలర్షిప్ అందజేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ పథకానికి అవసరమైన పత్రాలుగా ఆధార్ కార్డు, ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఖాతా, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, పాస్?పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలని తెలిపారు. వరంగల్ జిల్లాలోని అర్హులైన ప్రతి ఎస్సీ విద్యార్థి ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు మండల విద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని నాయకుడి మీద నింద లేస్తే ఖబడ్దార్



**వర్ధన్నపేట జనవరి 23, ప్రజా జ్యోతి**
వర్ధన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల ఇంచార్జ్ చింతల యాదగిరి, పోలపల్లి.రామ్మూర్తి,పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి, మాట్లాడుతూ,ఎర్రబెల్లి దయాకర్ రావు మచ్చలేని నాయకుడు వర్ధన్నపేట నియోజకవర్గంలో మూడు పర్యాయాలు, పాలకుర్తిలో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఒక పర్యాయం ఎంపీగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించాడు. గతంలో టిడిపిలో ప్రభుత్వ విప్పుగా,టిఆర్ఎస్ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ మంత్రిగా సేవలందించి రాష్ట్రాన్ని దేశంలోనే ముందు వరుసలో ఉంచి ఎన్నో అవార్డులు సాధించిన వ్యక్తి దయాకర్ రావు అన్న అంటే నేనున్నా అంటూ నిరంతరం ప్రజల మధ్యలో ప్రజల కొరకు పాటు పడే వ్యక్తి మా దయన్న వర్ధన్నపేట,పాలకుర్తి నియోజక వర్గాలను అభివృద్ధి లో ముందుంచిన నాయకుడు మా దయన్న 24 7 ప్రజలలో ఉండే వ్యక్తి మా దయన్న.కనీస అర్హత లేని వ్యక్తులు మీరు దయన్న ను విమర్శించే స్థాయి మీకు లేదు. 70 సం,,రాల వయస్సు కలిగిన ఇప్పటికీ పాలకుర్తి, వర్ధన్నపేట లో నిరంతరంగా తిరుగుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే వ్యక్తి మా దయన్న అలాంటి వ్యక్తి జోలికొస్తే వర్ధన్నపేటలో కార్యకర్తలు కాదు ప్రజలే మీకు బుద్ధిచెప్పుతారు. ఇప్పటికైనా మీ స్థాయి తెలుసుకొని మాట్లాడండి మచ్చలేని నాయకుని పైన బురద చల్లితే ఖబర్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్గం.బిక్షపతి, అన్నమనేని.అప్పారావు, గుజ్జా.గోపాలరావు, తుమ్మల యాకయ్య,సిల్వర్ కుమార్ స్వామి,బుక్య.భిక్షపతి,కొండేటి శ్రీనివాస్,పూజారి రఘు, మర్త సారంగపాణి, కంజర్ల.రవీందర్,వేణుగోపాల్ రావు,పిట్టల రాజు,భూక్య రామన్న,భానోతు శ్రీను,జన్ను రాములు, కొండేటి.సుధాకర్, కంజార్ల.మహేష్, పులిసత్యనారాయణ, ఎండి.అజీమ్, సిల్వర్.రాజు,వేరేష్ మో,,వారు పాల్గొన్నారు.

# కరీమాబాద్‌లో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**వరంగల్ సిటీ, జనవరి 23(ప్రజాజ్యోతి):**
నగరంలోని కరీమాబాద్ లో గల సుభాష్ విగ్రహం వద్ద సుభాష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదర్శ పరపతి సంఘం అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు పాల్గొని మాట్లాడుతూ నాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించిన నేతాజీ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర వహించి భారత దేశానికి స్వాంతంత్య సముపార్చన గావించారని తెలిపారు. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని యువత ప్రగతి పథంలో నడవాలని అన్నారు. అనంతరం పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు నాగపురి వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మండ వెంకన్న గౌడ్, మాజీ కార్పొరేటర్ లు బత్తిని వసుందర, నాగపురి శోభా, నాగపురి కల్పన, నాయకులు వెలదే శివమూర్తి, బత్తిని అఖిల్, కొమ్మిని సురేష్, వంగరి కోటేశ్వర్, బొమ్మల్లా అంబేద్కర్, బత్తిని లింగయ్య, మల్లేశం, శివకృష్ణ, శ్రీధర్, వాసు, అత్తర్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య హైస్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 23**



గణపురం మండల్ చెల్పూరు గ్రామంలో చైతన్య హై స్కూల్ లో అక్షర అభ్యాసం కార్యక్రమం ఘనంగా నిరహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామ నూతన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలతో పాఠశాలకు హాజరు అయి అక్షర అభ్యాస పూజ కార్యక్రమం విజయవంతం చేశారు పాఠశాలలో నూతన అడ్మిషన్స్ చేసుకున్నారు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం పాఠశాల ఆవరణాన్ని సందర్శించి చాలా ఉత్సాహంతో వారి పిల్లలను అక్షర అభ్యాస కార్యక్రమంలో అక్షరాలను అభ్యసించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం, పాఠశాల ప్రిన్సిపాల్ అశ్విని ఆంటోనీ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ నారాయణ హై స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు

### నూతన అడ్మిషన్ లతో విద్యా సంవత్సరం ప్రారంభం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 23**



గణపురం గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్?లో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా దేవత సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహి చారు. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పాఠశాల ప్రాంగణం పుష్పాలతో అలంకరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన కొత్త అడ్మిషన్ల ప్రారంభోత్సవం జరిగింది. చిన్నారులకు ఎలాంటి అడ్మిషన్ ఫీజు లేకుండా అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అలవర్చుకోవాలని సూచించారు. శ్రీ నారాయణ హై స్కూల్?లో నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని వసతులతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.అలాగే పాఠశాల కరస్పాండెంట్ పోతుగంటి శశిధర చారి మాట్లాడుతూ, వసంత పంచమి విద్యార్థుల జీవితాల్లో జ్ఞానోదయానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోతుగంటి స్వప్న చారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

## పాలకుర్తి సోమన్నను దర్శించుకున్న మంత్రి సీతక్క



**పాలకుర్తి జనవరి 23 / ప్రజా జ్యోతి**
మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలోని శ్రీ సోమన్నను తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూర్య సీతక్క, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లకావత్ ధనవంతి, కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ శుక్రవారం దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంకుమతో స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సత్కరించారు.

# అధికారులు సిద్ధంగా ఉండాలి

- 26న విధులు నిర్వహించే అధికారులు రిపోర్ట్ చేయాలి
- ముగిసిన సెక్టోరల్ అధికారుల రెండవ లెవల్ శిక్షణ కార్యక్రమం
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మేడారం మహాజాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబద్ధత, అంకితభావంతో పనిచేసి, మేడారం జాతరను విజయ వంతం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్ లో శుక్రవారం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 విధులకు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జాతరలో విధులు నిర్వహించే అధికారులకు శిక్షణా నేటితో ముగిసిందని అధికారులు జాతర విధులలో పాల్గొనడానికి సిద్దంగా ఉండాలని అన్నారు.జాతర విజయవంతానికి అధికారులు కృషి చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. జంపన్నవాగు వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏ మాత్రం విధులలో ఏమరు పాటుగా వ్యవహరించరాదని తెలిపారు.జాతర పరిసరాల్లో భక్తులకు అర్థమయ్యేలా ఆర్ ఓ బి శాఖవారు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.జనసమూహంలో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం 24 గంటలు చేయాలన్నారు.దుర్వాసన రాకుండా ఎప్పటికప్పుడు గల్ఫర్ తో శుభ్రం చేస్తుండాలన్నారు.జాతర చుట్టూ 5 కిమీ. పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పారిశు ద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్ లు, మాస్కులు ఇవ్వాలన్నారు. అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య పరంగా మందులు అందుబాటులో పెట్టుకొని సర్వ సన్నద్ధంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఆలయ అలంకరణ,లైటింగ్, పరిసరాలు గిరిజన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం జాతర నిర్వహించాలని అన్నారు. ఇంజనీరింగ్,పారిశుద్ధ్య సిబ్బంది సమర్ధవంతంగా పనిచేయాలన్నారు.శాఖల వారు సెక్టార్లను అంతర్గతంగా విభజించి, సిబ్బందికి షిఫ్టులవారీగా విధులు అప్పజెప్పాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలన్నారు. జాతరలో పేపర్,క్లాత్,జూట్ సంచులు వాడాలన్నారు.గద్దెల వద్ద విధులు నిర్వర్తించే వారు సహనం కోల్పోకుండా భక్తులకు సేవాలందించాలని అన్నారు.జాతర నిర్వహణ ప్రతిసారి ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని,గతం కంటే మెరుగైన సేవలందించాలని, సెక్టార్ అధికారులది జాతర నిర్వహణలో కీలకమైన పాత్ర అని,నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి సెక్టార్ లో త్రాగునీరు, టాయిలెట్లు తదితర కనీస సౌకర్యాలు ఉండేలా, సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది తమ తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం అధికారులకు జాతర విధులకు సంబంధించి ప్రత్యేక గుర్తింపు కార్డ్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, ఇతర సెక్టోరల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి తల్లి దశదిన కర్మలో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి జనవరి 23 ప్రజాజ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో మాజీ సర్పంచ్ లేతకుల యాదవ రెడ్డి తల్లి లేతకుల వెంకటమ్మ ఇటీవల మరణించగా, వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. మరియు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఐత రామ్ చందర్, పెరటి యాదవ రెడ్డి, గబ్బేట కొమురయ్య, జయపాల్ రెడ్డి, పెండ్లి మల్లారెడ్డి, ఐత రవి పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమయం వృథా చేయకుండా పరీక్షలకు సిద్ధంగా ఉండాలి

**- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి**

**వీణవంక, జనవరి 23 ( ప్రజాజ్యోతి ):**
వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రులు--అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతున్నందున విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు సెల్?ఫోన్లు వాడకుండా, టీవీలు చూడకుండా చదివేలా పర్యవేక్షించాలని కోరారు. కష్టపడి చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చని తెలిపారు.కళాశాల అభివృద్ధిలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ ద్వారా ల్యాబ్ మెటీరియల్ కోసం రూ.50 వేల నిధులు మంజూరు కాగా, డిజిటల్ విద్యా బోధన కోసం రెండు ఐఎఫ్?బీ ప్యానల్స్, రెండు ఐడిపి ప్యానల్స్ అందించారని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ కళాశాలలో డిజిటల్ బోధన మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటుందని పేర్కొంటూ, మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరిన ముషరాఫ్ తండ్రి మహమ్మద్ ఖాదర్?ను ఈ సందర్భంగా సన్మానించారు.

## కాట్రపల్లి గ్రామంలో పాఠశాల విద్యార్థులతో ఓటర్ దినోత్సవ ర్యాలీ

**సర్పంచ్ రాపాక పద్మ- ప్రశాంత్**



**రాయపర్తి జనవరి 23 ప్రజాజ్యోతి**
ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటారు.ఓటు హక్కు పైన ప్రజాస్వామ్య వ్యవస్థ పైన విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా శుక్ర వారం కాట్రపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామ సర్పంచ్ రాపాక పద్మ ప్రశాంత్ తనయుడు కలిసి భారి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రజాస్వామ్యం ,ఎన్నికలపై యువతి యువకుల్లో ఆసక్తి పెంచేందుకు 18 ఏళ్లు నిండిన వారిని ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు ఓటు ఎందుకు వేయాలి? దాని గొప్పతనం ఏంటి? ఓటు వేయకపోతే ఎలా నష్టపోతాము అనే అంశాలను గ్రామ ప్రజలకు ర్యాలీ ద్వారా తెలియజేయడం జరిగింది అన్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీని కుమార్ తో పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ జిపిఓ రోజా ,ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ, అంగన్వాడి టీచర్లు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని కళ్యాణ లక్ష్మి పథకం..

**ఆర్థిక భారంలో ఉన్న సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేదు**

**ప్రజా ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు మేలు**

**కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే దొంతి**



**నర్సంపేట జనవరి 23 (ప్రజాజ్యోతి)**
నర్సంపేట ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో సిటిజెన్ క్లబ్ లో 7 మండలానికి సంబంధించిన 305 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 5 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మీ ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.
పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు.కల్యాణ లక్ష్మి పథకం ద్వారా అర్హులు ఎటువంటి దళారులకు నమ్మవద్దని తెలిపారు.పెళ్లి చేసిన ఇంటికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుధరావుపేట సర్పంచ్ పెసరు రాణిగోవర్ధన్ రెడ్డి బుధరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.